TGTEL/26/A5513

# వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 92 | 22 గురువారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

## ఏపీ మున్సిపల్ ఎన్నికలు

### ఫిర్యాదులున్న 19 చోట్ల


### పరిశీలించాలని ఎస్ఈసీకి ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల గడువును పొడిగించేందుకు నిరాకరించిన ధర్మాసనం, వైసీపీ ఫింక్టోబర్ 25వ తేదీకి వాయిదా వేసింది.తమ అభ్యర్థులను 19 చోట్ల దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ



## మంచిర్యాలలో మళ్లీ రాజుకున్న విభేదాలు..

ఎమ్మెల్యే అనుచరుడిపై దాడిప్రేమ్ సాగర్ రావు వర్గీయుడు దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలుతల్లాపేట గ్రామంలో ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపుకొన్ని రోజుల క్రితం బతుకమ్మ వేడుకల్లోనూ ఇరువర్గాల మధ్య ఘర్షణమంచిర్యాల జిల్లాలో రాజకీయ వర్గపోరు మరోసారి భగ్గుమంది. తొంది.వివరాల్లోకి వెళితే, తల్లాపేటలో ఆకుల దుర్గప్రసాద్‌పై ప్రత్యర్థులు దాడి లక్సెట్టిపేట ప్రభుత్వ మరింత ఉద్రిక్తంగా మారకుండా శాంతిభద్రతల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆ వివాదం జరిగిన కొద్ది రోజులకే ఈ దాడి జరగడం గమనార్హం. పాత కక్షలే ఈ దాడికి కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి

# ఆయుధ పూజ



- విజయదశమి సందర్భంగా హైదరాబాద్‌లోని నివాసంలో ఆయుధ పూజ చేసిన సీఎం రేవంత్
- సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లెలో దసరా సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి, కోట మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- సంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టుకు పూజలు చేసి, గ్రామస్తులతో గడిపిన సీఎం
- పుట్టిన గడ్డపై పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్ట్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి పండుగను కుటుంబ సభ్యులు, ప్రజల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తన నివాసంలో శాస్త్రోక్తంగా ఆయుధ పూజ నిర్వహించిన ఆయన, అనంతరం సొంత గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లెలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు.విజయదశమి సందర్భంగా హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో పండితులు వేదమంత్రాల మధ్య సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రతా సిబ్బందికి చెందిన ఆయుధాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ 2 లో యాదవ్, ఎమ్మెల్యేలు శ్రీ గణేశ్, నవీన్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లెకు బయలుదేరి వెళ్లారు. అక్కడకు చేరుకున్న సీఎంకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు దప్పుల చప్పుళ్లు, భారీ గజమాలలు, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో, కోట మైసమ్మ ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు నిర్వహించారు.


...మిగతా 2 లో...

## తెలంగాణకు బీసీ సీఎం..

### కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్

### బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్

రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసంకాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్యతెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీని కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే మళ్లీ రేవంత్ రెడ్డి మురు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు.



## కూలిన మిరేజ్-2000డీ యుద్ధ విమానం

ఒకరు మృతి, మరొకరి కోసం గాలింపు ఫ్రాన్స్‌లో మిరేజ్ 2000డీ యుద్ధ విమానం కూలింది. ఎయిర్‌బేస్‌కు సమీపిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో విమాన సిబ్బంది ఒకరు మృతిచెందగా, మరో వ్యక్తి ఆచూకీ లేరు. రాత్రి పూట శిక్షణ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది.వీఅతీఖ్రవ 2000ణ: కూలిన మిరేజ్-2000డీ యుద్ధ విమానం.. ఒకరు మృతి, మరొకరి కోసం గాలింపుపారిస్: ఫ్రాన్స్‌లో మిరేజ్ 2000డీ(వీఅతీఖ్రవ 2000ణ) యుద్ధ విమానం కూలింది. ఎయిర్‌బేస్‌కు సమీపిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో విమాన సిబ్బంది ఒకరు మృతిచెందగా, మరో వ్యక్తి ఆచూకీ లేరు. రాత్రి పూట శిక్షణ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. నాన్సీ పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న రోజీవిల్లే ఎయిర్‌బేస్‌లో యుద్ధ విమానం కూలింది. మిరేజ్ విమానానికి చెందిన ఓ పైలట్ మృతదేహాన్ని రికవరీ చేసినట్లు ఫ్రాన్స్ సైనిక దళాలు కన్ఫర్మ్ చేశాయి. రెండో సభ్యుడి కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.ఈ దుర్ఘటన పట్ల దర్యాప్తు కూడా జరుగుతున్నట్లు ఫ్రెంచ్ వైమానిక, స్పేస్ పోర్స్ పేర్కొన్నది. మిరేజ్-2000డీ రెండు సీట్ల యుద్ధ విమానం. గ్రౌండ్ అటాక్ మిషన్లకు వాడుతుంటారు. సంక్లిష్టమైన వాతావరణంలోనూ పనిచేసే రీతిలో దీన్ని డిజైన్ చేశారు. సంప్రదాయ ఎయిర్ ఆపరేషన్స్‌తో పాటు పవర్ ప్రొజెక్షన్ మిషన్స్‌లో ఈ యుద్ధ విమానం పాల్గొంటుంది.



# అమెరికా-పాక్ దోస్తీ..

## భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

భారత్‌తో బంధానికి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో హామీ

వాణిజ్య ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని స్పష్టీకరణ

పాక్‌తో సంబంధాలు ఘర్షణల నివారణకు ఉపయోగపడతాయని వెల్లడి

భారత్‌తో సంబంధాలకు తమ ప్రాధాన్యం తగ్గదని స్పష్టీకరణఅమెరికా, పాకిస్తాన్ మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్న వేళ భారత్‌కు అగ్రరాజ్యం భరోసా ఇచ్చింది. ఇతర దేశాలతో తమ సంబంధాల వల్ల భారత్‌తో బంధానికి ఎలాంటి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం, పరస్పర సహా వ్యాఖ్యలు చేశారు.పాకిస్తాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్తాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు.సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.



## తెలంగాణలో మద్యం అమ్మకాల జోరు.. 19 రోజుల్లోనే రూ.2,054 కోట్లు

- గత ఏడాదితో పోలిస్తే 37.02 శాతం వృద్ధి
- బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా పెరుగుదల
- 30.37 లక్షల కేసులకు చేరిన బీర్ల విక్రయాలు

తెలంగాణలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి.

...మిగతా 2 లో...



## ‘చెప్పాం.. చేస్తున్నాం’.. స్థానిక ఎన్నికలకు చంద్రబాబు కొత్త నినాదం!

స్థానిక ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్‘చెప్పాం.. చేస్తున్నాం’ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపురెబల్స్‌గా నామినేషన్లు వేస్తే సస్పెన్షన్ తప్పదని కఠిన హెచ్చరిట్ రాని నేతలకు నామినేటెడ్ పదవడలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్నికల ప్రచారం, అబ, అదే స్ఫూర్తిత్వం అధికారంసీట్ల సర్దుబాటు ప్రక్రియను ందని నొక్కిచెప్పారు.టికెట్లు ఆశించి భంగపడిన నేతలకు బతే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి రెబెల్స్‌గా నామినేషన్లు వేస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారు వెంటనే తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.



# రఘురామ ఒక పోరాట యోధుడు..

## ప్రశంసలు కురిపించిన బండ్ల గణేశ్

### గత ప్రభుత్వంలో తన అరెస్ట్ అనుభవాలను పంచుకున్న రఘురామ

ప్రాణాలపై ఆశ వదులుకున్నా, ప్రస్తుత జీవితం బోనస్ అన్న రఘురామచంద్రబాబు, లోకేశ్ పోరాటంలో రఘురామ కూడా ఉన్నారన్న బండ్లసోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బండ్ల గణేశ్ ట్వీట్ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై సినీ నిర్మాత బండ్ల గణేశ్ ప్రశంసలు కురిపించారు. గత ప్రభుత్వ హయాంలో తాను ఎదుర్కొన్న కష్టాలను రఘురామ ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వివరించగా, ఆ వీడియోపై స్పందిస్తూ గణేశ్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

## నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్

## అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు

## సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమనా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

TGTEL/26/A5513
వార్త దీపిక

# రాముడి ఆదర్శాలే మనకు స్ఫూర్తి... శత్రువులను మాత్రం వదిలేది లేదు..!

మొదటిపేజీ తరువాయి

**రామరాజ్యం అంటే సుపరిపాలనే**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ప్రభు శ్రీరాముడి జీవితం మనందరికీ ఒక గొప్ప ఆదర్శం. ఆయన ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా, సత్యం, ధర్మం, నీతి మార్గాన్ని ఎన్నడూ వీడలేదు. పట్టాభిషేకం జరుగుతుందన్నప్పుడు పొంగిపోలేదు, వనవాసానికి వెళ్లాల్సి వచ్చినప్పుడు కుంగిపోలేదు. ప్రతి సంక్షోభంలోనూ ధర్మాన్ని నిలబెట్టి, సత్యాన్ని స్థాపించారు. అడవుల్లో ఉన్నప్పుడు నిషాదుడిని ఆలింగనం చేసుకున్నారు, శబరికి గౌరవం ఇచ్చారు. దయ, కరుణ, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం" అని కొనియాడారు. రామరాజ్యం అంటే మతపరమైన పాలన కాదని, అది సుపరిపాలనకు ఒక కొలమానం అని ప్రధాని స్పష్టం చేశారు. "రామరాజ్యం అంటే ఎవరిపైనా వివక్ష లేని పాలన. అందరికీ న్యాయం, సమాన అవకాశాలు లభించే పాలన. అధికారం అనేది పరిపాలించడానికి కాదు, ప్రజా సంక్షేమానికే అన్నదే దాని లక్ష్యం. అందుకే ప్రజలను జనార్దనులుగా భావించి, 'నాగరిక్ దేవో భవ' అనే మంత్రంతో మనం ముందుకు సాగాలి," అని ఆయన వివరించారు.

**ఆత్మనిర్భరతే మన లక్ష్యం**

శ్రీరాముడి జీవితం నుంచి ఆత్మవిశ్వాసం, స్వయం సమృద్ధి అనే గొప్ప పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ అన్నారు. "సంక్షోభం ఎంత పెద్దదైనా, సవాలు ఎంత కఠినమైనదైనా ఇతరులపై ఆధారపడకూడదు. మన శక్తిసామర్థ్యాలను గుర్తించాలి. మన వనరులను విశ్వసించాలి. మన సంకల్పాన్నే శక్తిగా మార్చుకుని, మన పరిశ్రమతోనే పరిష్కారం కనుక్కోవాలి. సముద్రం అడ్డుగా ఉన్నా, లంక దూరంగా ఉన్నా, రాముడు తన సంకల్పంతో ప్రజల సామూహిక శక్తిని ఏకం చేసి, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఇదే స్ఫూర్తితో మనం కూడా ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**దేశ శత్రువులను ఓడించాలి**

దేశ గౌరవానికి భంగం కలిగించే శక్తులు, సమాజాన్ని విభజించేవారు, మన సంస్కృతిని ద్వేషించేవారే దేశానికి నిజమైన శత్రువులని, అలాంటి వారిని వదిలేది లేదని ప్రధాని మోదీ తీవ్రంగా హెచ్చరించారు. "విజయదశమి మనకు విజయాన్ని ఇచ్చే పండుగ. శత్రువు ఎంత బలవంతుడైనా, మనం సత్యం, మానవత్వం వైపు నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుందని ఈ పండుగ మనకు ధైర్యాన్ని ఇస్తుంది. మనమందరం 'రాష్ట్ర ప్రథమ్' (దేశమే ప్రథమం) అనే సంకల్పంతో ఏకతాటిపైకి రావాలి. మన దేశ శత్రువులను గుర్తించి, వారిని ఓడించాలి" అని మోదీ ఉద్ఘాటించారు.

**వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యం**

దేశ వారసత్వ సంపదను కాపాడుకోవడం ద్వారానే ఆత్మగౌరవం పెరుగుతుందని ప్రధాని తెలిపారు. "గత 12 ఏళ్లలో విదేశాలకు తరలించబడిన 650కి పైగా ప్రాచీన విగ్రహాలను తిరిగి స్వదేశానికి తీసుకువచ్చాం. మన సాంస్కృతిక కేంద్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది. అనేక ప్రదేశాలు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఇది కోట్లాది మంది భారతీయుల సమష్టి సంకల్పానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రసంగం అనంతరం, వేదికపై రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి పాత్రలు పోషించిన కళాకారులకు ప్రధాని తిలకం దిద్ది, హారతి ఇచ్చారు. ఆ తర్వాత, ప్రధాని మోదీ సంకేత బాణాన్ని ఎక్కుపెట్టి రావణ, కుంభకర్ణ, మేఘనాథుల దిష్టిబొమ్మల దహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ క్రాకర్స్‌తో ఈ దహన కార్యక్రమాన్ని నిర్వహించడం గమనార్హం.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టత

మొదటిపేజీ తరువాయి

కొన్ని ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, దాడులకు పాల్పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదాల నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, నామినేషన్ల అడ్డంకులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించాలని ఎస్ఈసీని ఆదేశించింది. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల్లో కనీసం 48 గంటల పాటు గడువు పొడిగింపుపై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అలాగే, అక్టోబర్ 25 వరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని ఆదేశించింది.ఈ పరిణామాల మధ్య, ఎటువంటి సాంకేతిక అడ్డంకులు లేకుండా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా ఎస్ఈసీ ఈ తాజా మార్గదర్శకాలను జారీ చేసింది.


# కార్మికుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం పెద్దపీట

## త్వరలో నూతన ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు అనుమతులు వచ్చే అవకాశం

## దసరా వేడుకల్లో పాల్గొన్న గోలేటి ఏరియా జీఎం రమేష్

వార్త బిపీక న్యూస్

సింగరేణి కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ రమేష్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని మాదారం టౌన్‌షిప్‌లోని మినీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమానికి యాజమాన్యం నిరంతరం సహకారం అందిస్తుందని తెలిపారు.పండుగల సందర్భంగా కార్మిక కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపేందుకు ఆటపాటలు, వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తూ విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మిక కుటుంబాల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తాయని అన్నారు.త్వరలో నూతన ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు అనుమతులు వచ్చే అవకాశం ఉందని, దీంతో మాదారం ఏరియా మళ్లీ పూర్వవైభవాన్ని సంతరించుకునే అవకాశాలు ఉన్నాయని జీఎం రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దసరా పండుగ సందర్భంగా కార్మిక కుటుంబాలన్నీ ఒకచోట చేరి,



ఎంతో ఉత్సాహంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తమను ఈ వేడుకలకు ఆహ్వానించి భాగస్వాములను చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.అనంతరం కోదండ రామాలయ పూజారి అవధూత శర్మ ఆధ్వర్యంలో జీఎం రమేష్ జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల కోలాటాలు, ఉత్సాహభరితమైన సాంస్కృతిక నృత్యాలతో అమ్మవారి రథం ముందు వేడుకలు వైభవంగా సాగాయి. అనంతరం కార్మిక వాడల్లో శోభాయాత్ర నిర్వహించారు. పండుగ వాతావరణంలో కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశాయి.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సూరం రవీందర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, భయ్యా మొగిలి, అశోక్, సుభాష్, సతీష్, మహేందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, కొండు మల్లేష్, ఓదేలు, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో దుర్గామాత శోభ యాత్ర

## - అమ్మవారిని దర్శించుకున్న పుట్ట మధు

వార్త బిపీక న్యూస్ :

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో హనుమాన్ ఆలాయం వద్ద నవరాత్రోత్సావాల్లో భాగంగా దుర్గాదేవుని ప్రతిష్ఠించి నిత్య పూజలు నిర్వహించారు. బుధవారం నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శోభ యాత్ర ప్రారంభం కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దయతో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో మద్యం అమ్మకాల జోరు.. 19 రోజుల్లోనే రూ.2,054 కోట్లు

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 1 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే విక్రయాలు 37.02 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడించాయి. పండుగ వేళ బీర్లకు డిమాండ్ గణనీయంగా పెరగడం ఈసారి ప్రత్యేకంగా కనిపించింది.ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (IMFL)తో పోలిస్తే బీర్ల విక్రయాలు వేగంగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 19 వరకు 21.55 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, ఈ ఏడాది ఆ సంఖ్య 30.37 లక్షల కేసులకు చేరింది. దీంతో బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. ఇక IMFL విక్రయాలు గత ఏడాది 14.16 లక్షల కేసులుగా ఉండగా, ఈసారి 18.38 లక్షల కేసులకు పెరిగాయి.అక్టోబర్ 19న రాష్ట్రంలో ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. పండుగ సీజన్ ప్రారంభంలో అమ్మకాలు నెమ్మదిగా సాగినా, రెండో వారం నుంచి వేగం పుంజుకున్నాయి. అక్టోబర్ 16 నాటికి మొత్తం విక్రయాల విలువ రూ.1,527.85 కోట్లుగా ఉండగా, మరో మూడు రోజుల్లోనే రూ.2,000 కోట్ల మార్కును దాటింది. అక్టోబర్ 19 వరకు నమోదైన గణాంకాల ఆధారంగానే ఈ వివరాలను ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

# నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు

## రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్య

మొదటిపేజీ తరువాయి

ఆ ప్రశ్న నన్ను అడగటంలో అర్థం లేదు. నేను ఢిల్లీ వదిలి ఇక్కడికి ఎందుకు వచ్చాను? ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. కాబట్టి, నేను ఆ విషయంపై వ్యాఖ్యానించలేను" అని స్పష్టం చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఢిల్లీలో విపక్షాలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. రాహుల్ వియత్నాం వెళ్తున్న విమానంలో ఉన్నారంటూ ఒక వీడియోను బీజేపీ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నిరసనలతో బాగా అలసిపోయి నందువల్లే ఆయనకు విశ్రాంతి అవసరమైందని బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ ఎద్దేవా చేశారు.అయితే, రాహుల్ గాంధీ పర్యటనను కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ సమర్థించారు. ప్రధాని సహా ఇతర నేతలు విదేశాలకు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని నిలదీశారు. విదేశాల్లో రాహుల్ విద్యార్థులతో, మేధావులతో సమావేశమవుతారని, ఇంటర్వ్యూలు ఇస్తారని ఆయన గుర్తుచేశారు.

# అమెరికా-పాక్ దోస్తీ...

## భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్థాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు.భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను 1970ల నాటి అమెరికా విదేశాంగ విధానంతో పోల్చడం సరికాదని రూబియో అన్నారు. అప్పట్లో ప్రచ్ఛన్న యుద్ధం సహా అనేక పరిణామాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ హయాంలో పాకిస్థాన్ సైనిక పాలకులకు వాషింగ్టన్ మద్దతుగా నిలిచింది. రెండు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా స్పందించారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి పరిష్కారం కనుగొనడం అంత సులువు కాదని అన్నారు. సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.

# పాక్ నేత ముందే ఉగ్రవాదంపై గట్టిగా మాట్లాడిన రాజ్‌నాథ్

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదులకు నిధులు సమకూర్చేవారు, వారికి మద్దతుగా నిలిచేవారు, ఆశ్రయం కల్పించే శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదం కేవలం అమాయకుల ప్రాణాలను బలి తీసుకోవడమే కాకుండా, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ వాణిజ్యానికి తీవ్ర ఆటంకంగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాజాన్ని తీవ్రవాదం వైపు మళ్లించి, యువత ఉజ్వల భవిష్యత్తును, అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన వివరించారు. పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్ సమక్షంలోనే రాజ్‌నాథ్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ సందర్భంగా, భారత్ ఆతిథ్యమివ్వనున్న తొలి 'ఎస్‌సీవో సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్'కు సభ్య దేశాలన్నింటినీ రాజ్‌నాథ్ సింగ్ సాదరంగా ఆహ్వానించారు. సభ్య దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, ప్రాచీన నాగరికతలు, కళలు, సాహిత్యం, సంప్రదాయాల విశిష్టతను ప్రపంచ వేదికపై చాటిచెప్పడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో ఫోరమ్‌ను ప్రతిపాదించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆయుధ పూజ..

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత, దసరా సంబరాల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా 'జమ్మి చెట్టు'కు పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, తెలంగాణలో జమ్మి ఆకులను బంగారంలా భావించి, పెద్దలకు ఇచ్చి ఆశీస్సులు తీసుకోవడం ఒక గొప్ప సంప్రదాయమని అన్నారు. ఇది ప్రకృతిని గౌరవించడం, పెద్దల పట్ల గౌరవం చూపడాన్ని గుర్తుచేస్తుందని తెలిపారు.అనంతరం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ, "సాధారణ వ్యక్తిగా ఉన్న నన్ను ముఖ్యమంత్రి స్థాయికి చేర్చడంలో కొండారెడ్డిపల్లె ఒక స్ఫూర్తి శిఖరం. పుట్టిన గడ్డపై కుటుంబ సభ్యులతో కలిసి దసరా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కొండారెడ్డిపల్లె ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు.బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

# అంబరాన్నంటిన దసరా సంబరాలు..!

## జనసంద్రంతో నిండిపోయిన అంబేద్కర్ స్టేడియం

## రామమందిరం నుండి స్టేడియం వరకు ఊరేగింపు

## ఆరోగ్యం ముఖ్యం... పెద్దలను గౌరవిద్దాం..!

## దసరా వేడుకల్లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి









సంగారెడ్డి, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

ప్రతి రోజూ దేవుడిని మొక్కే ముందే బీపీ, షుగర్ ఉన్నవారు వైద్యులు సూచించిన విధంగా మందులు వేసుకోవాలని, ఇంట్లో బీపీ, షుగర్‌తో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉంటే వారు క్రమం తప్పకుండా మందులు తీసుకునేలా కుటుంబ సభ్యులు శ్రద్ధ పెట్టాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కొడుకులు, కుమార్తెలు, కోడళ్లపై ఉందన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుటుంబ బంధాలు, పెద్దల ఆరోగ్యం, ప్రజలతో తనకున్న అనుబంధం గురించి భావోద్వేగంగా మాట్లాడారు.

అంబరాన్నంటిన దసరా సంబురాలు

సంగారెడ్డిలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏటా అంబేద్కర్ స్టేడియం వేదికగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే దసరా వేడుకలు ఈసారి కూడా అత్యంత వైభవంగా సాగాయి.



పట్టణంలోని రామమందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రామమందిరం భజన మండలి సభ్యులు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా శావను తీసుకుని రామమందిరం నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఊరేగింపుగా తరలివచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. వేదికపై మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా తరలివచ్చిన ప్రజలు రావణ దహనాన్ని ఆసక్తిగా తిలకించారు. ఆకాశంలో వెలుగులు విరజిమ్మిన బాణసంచా మెరుపులు, ఆకట్టుకునే డ్రోన్ల ప్రదర్శన ప్రేక్షకులను కనువిందు చేశాయి.ప్రముఖ సినీ నేపథ్య గాయకులచే ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆహుతులను మంత్ర ముగ్ధులను చేసింది.

సంగారెడ్డి ప్రజలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చారు

తన రాజకీయ ప్రస్థానాన్ని, సంగారెడ్డి ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. “నా దగ్గర చాలా డబ్బులు ఉన్నాయని అందరూ అనుకుంటారు. కానీ నాకు వచ్చిన డబ్బును ప్రతి ఏటా ప్రజల కోసం పండుగలు నిర్వహించడానికి ఖర్చు చేస్తున్నాను. నలభై ఏళ్ల క్రితం చిన్న వయసులో ఉన్నప్పుడు ఇదే మైదానంలో నా స్నేహితులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్నాను. ఆనాటి నుంచి ఈనాటి వరకు సంగారెడ్డితో నా అనుబంధం కొనసాగుతోంది. నన్ను కౌన్సిలర్ స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకొచ్చింది సంగారెడ్డి ప్రజలేనని పేర్కొన్నారు.
దసరా వేదికను తాను ఎన్నడూ రాజకీయాల కోసం ఉపయోగించుకోలేదన్నారు. “ఈ వేదికపై నుంచి నేను ఎప్పుడూ రాజకీయాలు మాట్లాడలేదు. ఓట్లు అడగలేదు. కానీ నా మనసులో ఉన్న మాటలను మాత్రం ప్రజలతో పంచుకుంటానని చెప్పారు. ఈ దసరా పండుగ ఉత్సవాల్లో సంగారెడ్డి పట్టణ ప్రజలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో

## జమ్మి చెట్టుకు ఎమ్మెల్యే పూజలు

### అంగరంగవైభవంగా దసరా ఉత్సవాలు

సదాశివపేట, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని భ్రమరాంబ ఆలయం వద్ద దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతా గోపాల్ శంకర్, అశోక్ గౌడ్, గంటా శివయ్య, జనార్దన్, పృథ్వీరాజ్, దయానంద్, బస్వరాజ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు దసరా శుభాకాంక్షలు

సంగారెడ్డి అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన నాయకులు, కార్యకర్తలు జమ్మి ఆకులు అందజేసి, ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆత్మీయంగా మమేకమయ్యారు. జమ్మి ఆకులను పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటూ, పెద్దల ఆశీస్సులు తీసుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేకమైన పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడమే కాకుండా ప్రజల మధ్య ప్రేమాభిమానాలను, ఆత్మీయతను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో దసరా పూజలు

తాండూర్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానికులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకత అయిన దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఐక్యతతో జరుపుకోవాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లోక్య నాయక్, అనిల్, నర్సింలు, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అలయ్ బలయ్... దసరా శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్

జహీరాబాద్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

విజయ దశమి (దసరా) పండుగను పురస్కరించుకొని మాజీమంత్రి చంద్రశేఖర్ ను కలిసి కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం చంద్రశేఖర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి చంద్రశేఖర్ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.




## శ్రీ భవాని మాతకు ప్రత్యేక పూజలు

### అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని భవాని మందిరంలో దసరా పండుగను పురస్కరించుకుని శ్రీ భవాని మాతను దర్శించుకున్న మాజీ మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

# ఘనంగా విజయదశమి వేడుకలు

సంగారెడ్డి అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

దసరా పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బీజేపీ రథసారథి గోదావరి అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అధర్మంపై ధర్మం విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.





# జీర్లపల్లిలో అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

## ఆత్మీయ సమ్మేళనం

ఝరాసంగం, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో దసరా పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జీర్లపల్లి సర్పంచ్ అమరేశ్వర శివమణి ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు, గ్రామ ప్రముఖులు, యువజన నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, ప్రముఖ వ్యాపారవేత్తలు కలిసి కులమతాలకు అతీతంగా దసరా పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ ఆనందాలను పంచుకున్నారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం, స్నేహబంధాలు మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించడం విశేషం.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటుతాయని పలువురు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి పండుగను జరుపుకోవడం గ్రామ ఐక్యతకు నిదర్శనమని తెలిపారు.సర్పంచ్ అమరేశ్వర శివమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దసరా వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. చిన్ననాటి మిత్రులు, గ్రామ ప్రముఖులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం

## ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలో అశోక్ చెంద్ర నివాసంలో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమంలో శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మున్సిపల్ ఛైర్మన్ అల్లాడి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, బరూర్ దత్తాత్రి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అలయ్ బలయ్ కార్యక్రమం ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆత్మీయతను పెంపొందిస్తుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయని తెలిపారు.



# వాల్మీకి నగర్ పల్లకి సేవ

తాండూర్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

తాండూరు పట్టణంలో వాల్మీకి నగర్ 23వ వార్డులో వెలసినటువంటి శ్రీ రేణుక నాగేల్లమ్మ దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరణ గావించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

చివరిగా తొమ్మిదో రోజు అయినటువంటి మహార్ నవమి రోజు అమ్మవారికి భక్తులందరూ కలిసి వాల్మీకి నగర్ పురవీధుల్లో అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం అనంతరం మహా ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు పాండు పూజారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాలనీ భక్తుల సహకారంతో అమ్మవారికి అంగరంగ వైభవంగా పల్లకి సేవను నిర్వహించడం జరిగింది. కాలనీ భక్తులందరూ నగరవాసులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుతూ ఈ పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు

తాండూర్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

విజయదశమి పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు కౌన్సిలర్ జావీద్ తన ఉదారతను చాటుకున్నారు.వార్డులో నిరంతరం సేవలందిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఆయన తన సొంత ఖర్చులతో పండుగ తోఫాగా కొత్త దుస్తులు కొంత నగదులు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జావిద్ మాట్లాడుతూ పట్టణాన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. ప్రజాఆరోగ్యం కోసం ప్రతి రోజు కష్టపడే కార్మికుల ముఖాల్లో పండుగ వేళ ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే ఈ చిన్న కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. వార్డును మోడల్ వార్డుగా తీర్చి దిద్దెదుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు అనంతరం 8వ వార్డు ప్రజలకు, పట్టణ నివాసులందరికి ఆయన విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ జావీద్ చేసిన ఈ సేవను పరిశుద్ధ సిబ్బంది కొనియాడుతూ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ అశోక్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తుల్జాపూర్ భవాని మాత భక్తులకు అన్నప్రసాద వితరణ

జహీరాబాద్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

మహారాష్ట్రలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం తుల్జాపూర్ భవాని మాత దర్శనార్థం కాలినడకన (పాదయాత్రగా) వెళ్తున్న భక్తుల కోసం జహీరాబాద్ జై గురు దత్త కమిటీ ఆధ్వర్యంలో అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. పాదయాత్ర చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా చూసేందుకు కమిటీ సభ్యులు ఎన్ హెచ్-65 ముంబై జాతీయ రహదారిపై మహా అన్నప్రసాద కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తుల సేవల కోసం ఈ అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు జై గురు దత్త కమిటీ సభ్యులు తెలిపారు.పాదయాత్రగా వెళ్తున్న భక్తులందరు ఈ మహా అన్నప్రసాదాన్ని స్వీకరించి అభినందించాలని, తుల్జాపూర్ భవాని మాత కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని జహీరాబాద్ జై గురు దత్త కమిటీ సభ్యులు భక్తులను హృదయపూర్వకంగా కోరుతున్నారు.






# సనాతన ధర్మ పరిరక్షణ గోమాత రక్షణ

## మార్వాడీ మిత్రులు చేస్తున్న సేవలు అభినందనీయం

## బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

అమీన్పూర్, అక్టోబర్ 21, వార్త దీపిక న్యూస్ :

మండలం, బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున గోశాలలో రాజస్థానీ గేర్ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజస్థానీ మార్వాడీ మిత్రులకు, మహిళా సోదరీమణులకు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా రాజస్థానీ మార్వాడీ మిత్రులు నవరాత్రి, దీపావళి తదితర పర్వదినాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు, గోమాత రక్షణకు విశేషంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. గోమాతను గౌరవించడం, గోసేవ చేయడం, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ధర్మం పట్ల అవగాహన పెంపొందించేందుకు, ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, సనాతన ధర్మం మన జీవన విధానం... గోసేవ మన సంస్కృతిలోని సేవాభావానికి ప్రతీక, ధర్మాన్ని గౌరవిద్దాం, గోమాతను కాపాడుకుందాం, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందిద్దామని, ఐకమత్యంతో ధర్మమార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేష్, దీపక్, రాకేష్, రతన్, రాజు తదితర రాజస్థానీ మార్వాడీ మిత్రులు, మహిళా సోదరీమణులు, గోమాత ప్రేమికులు, భక్తులు పాల్గొన్నారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984